RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 20 శనివారం సంపుటి : 28 సంచిక : 81

# అట్టహాసంగా కేపీ నాగార్జున రెడ్డి నామినేషన్

- పాల్గొన్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి



2లో

# 100 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ,తనయుడు మాగుంట రాఘవరెడ్డి, 7లో

# పసుపు మయమైన ఎర్రగొండపాలెం

- ఎరిక్షన్ బాబు నామినేషన్ కు తరలివచ్చిన తమ్ముళ్ళు



మిగతా 2 లో

## అట్టహాసంగా కేపీ నాగార్జున రెడ్డి నామినేషన్






మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంట రాగా అట్టహాసంగా నామినేషన్ వేశారు. ముందుగా తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గిద్దలూరు కు తరలివెళ్లారు అభిమానులు గజ మాలతో స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు వెంటరాగా పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి కి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమం కు పెద్దసంఖ్యలో తరలివచ్చిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో ఎన్నికల వరకు సాగాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి అన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మే 13 వ తేదీ వరకు ఉత్సాహంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పసుపు మయమైన ఎర్రగొండపాలెం

### - ఎరిక్షన్ బాబు నామినేషన్ కు తరలివచ్చిన తమ్ముళ్ళు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం: తెదేపా అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రం పసుపు మయంగా మారింది. ఐదు మండలాలకు చెందిన తెదేపా సానుభూతిపరులుకార్యకర్తలు ,నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెదేపా కార్యాలయం నుండి ప్రధాన రహదారుల మీదుగా భారీ ర్యాలీ చేపట్టారు. ఐదు మండలాలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం నామినేషన్ పత్రాన్ని ఆర్వో శ్రీలేఖకు అందజేశారు...నామినేషన్ అనంతరం ఆయనను పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు అభినందించారు.భారీగా జరిగిన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం,ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెదేపా లో చేరిన 150 కుటుంబాలు

అగ్ని న్యూస్,ఒంగోలు: నగరంలోని కాపు కల్యాణ మండపం నందు ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నాయకులుకోల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, మాగుంట రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు.వారితో పాటు 150 కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోల ప్రభాకర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దామచర్ల జనార్ధన్ ను ఎమ్మెల్యే గా గెలిపించడం కోసం, మాగుంటశ్రీనివాసులు రెడ్డిని ఎంపీ గా గెలిపించడం కోసం శాయశక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాపు సామాజిక వర్గానికి టీడీపీ మాత్రమే న్యాయం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పొట్టి నామినేషన్




అగ్ని న్యూస్,మార్కాపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మార్కాపురం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థిగా పొట్టి సుబ్బారావు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కు నామినేషన్ పత్రాలను అందించారు. మార్కాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పొట్టి సుబ్బారావు తెలిపారు.

## 21న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

### - నెట్ సెంటర్లలో అందుబాటులో హాల్ టికెట్లు

అగ్ని న్యూస్,మార్కాపురం:2024-25 విద్యాసంవత్సరం కు గాను మిట్టమీద పల్లె ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాల కొరకు 21వ తేది ఆదివారంనాడు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ తేది ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగనుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నెట్ సెంటర్ ను సందర్శించి వారి వారి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావలసినదిగా తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను సంబంధిత వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవలసినదిగా తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# దామచర్ల సమక్షంలో టీడీపీ లోకి వైకాపా నాయకులు



అగ్ని న్యూస్,ఒంగోలు: టీడీపీ ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ సమక్షంలో పలువురు వైకాపా నాయకులు టీడీపీ లో చేరారు. దామచర్ల నివాసం నందు శుక్రవారం ఒంగోలు నగరంలోని 35వ డివిజన్ వైసీపీ అధ్యక్షులు గంజం రంగనాథ్, జిల్లా బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శిముక్తినూతలపాటి వాసు లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు .ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన కుందూరు కల్పన



అగ్ని న్యూస్,గిద్దలూరు :గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు కల్పన రెడ్డి శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోదరిమణి అరుణ, రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, అడ్వకేట్ హిమ సాగర్ రెడ్డి, గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ డీ రామకృష్ణా లు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

అగ్ని న్యూస్,మార్కాపురం: స్వాతంత్ర్య సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం గౌడ సంఘ గౌరవ అధ్యక్షులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లాలో మారుమూల ప్రాంతమైన బారువా గ్రామంలో ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబములో జన్మించి నాడు దేశ స్వాతంత్రంకోసం సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్,నెహ్రూ లాంటి జాతీయ నాయకులతో కలిసి పనిచేశారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో అనేకసార్లు జైలుకు వెళ్లి కఠినమైన కారాగార శిక్షలు అనుభవించి, ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాలలో కూడా పాల్గొన్నారన్నారు.అలాగే దళితుల ఆలయ ప్రవేశం కొరకు ఎన్నో పోరాటాలు చేశారని బడుగు బలహీన వర్గాల చదువుల కోసం, బీసీల అభివృద్ధి కోసం, రైతుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన అయన సేవలకు మెచ్చి నాటి భారతదేశ ప్రభుత్వం వారికి సర్దార్అనే బిరుదు ఇచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా మార్కాపురం గౌడ సంఘ గౌరవ సలహాదారులు కొమర వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో సర్దార్ అనే బిరుదు ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్, సర్దార్ గౌతు లచ్చన్నలకు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించడంతో పాటుగా ఎన్నో పర్యాయాలు శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా మంత్రిగా నీతి నిజాయితీగా పనిచేశారని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయ నాయకునిగా పేరు పొందిన ఆయన జ్ఞాపకార్థం 2021 లో భారత ప్రభుత్వం గౌతు లచ్చన్న పేరు మీద పోస్టల్ స్టాంప్ విడుదల చేసుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం గౌడ సంఘం కోశాధికారి కంచర్ల నాగార్జున గౌడ్, సలహాదారులు బత్తిన శ్రీనివాసరావు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ సలహాదారులు జూపల్లి హనుమయ్య గౌడ్, మార్కాపురం గౌడ సంఘ కార్యవర్గ సభ్యులు, జూపల్లి అల్లూరయ్య గౌడ్, మార్కాపురం గౌడ సంఘ సలహాదారులు , మార్కాపురం గౌడ సంఘ ఉపాధ్యక్షులుగుండ్ల వెంకటేశ్వర్లు గౌడ్,మార్కాపురం గౌడ సంఘ సలహాదారులు కొమర వెంకట నరసింహారావు గౌడ్, కార్యవర్గ సభ్యులు దొంత కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

# బోడపాడు లో వైభవంగా శ్రీ రాముని రథోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం రూరల్: మండలంలోని బోడపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ పూజారి కే నరసింహాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు వందల సంఖ్యలో రాములోరి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించి వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

20 శనివారం , మార్చి 2024

## అర్హులందరికీ ఉపాధి హామీ పనులు

**- పి డి అర్జున్ రావు**




అగ్ని న్యూస్,మార్కాపురం: గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఉపాధి పని కల్పించాలని ద్వామా పిడి అర్జునరావు సూచించారు.మండలంలోని రాయవరం గ్రామం పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై గల సిఎల్ఆర్సి భవనంలో మార్కాపురం క్లస్టర్ పరిధిలోగల ఎన్ఆర్ఈజీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొనకొండ, దోర్నాల, మార్కాపురం, పెద్దారవీడు, పుల్లలచెరువు, త్రిపురాంతకం ఎర్రగొండపాలెం మండలాల పరిధిలోని సిబ్బంది 2024 25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయించాలని కోరారు. వేసవి కాలం లో గ్రామాలలో నేటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో రైతులకు నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, నీటినిలో కందకాల పనులు చేయించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపిడి జీకే నిర్మల దేవి, ప్లాంటేషన్ మేనేజర్ సంజీవరావు, సిడి ఎల్ఆర్సి సాంసంన్, ఆయా మండలాల ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సి ఓ లు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైకెపి ఎపిఎం రమేష్ బాబు కోరారు. మండలంలోని బోడపాడు ఎస్సీ కాలనీలో ఓటు హక్కు పై గ్రామంలోని మహిళలకు అవగాహన, ర్యాలీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో మహిళలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## నామినేషన్ వేళ వైసీపీకి షాక్

**- టీడీపీలోకి 130 వైసీపీ కుటుంబాలు**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాలకు చెందిన పాలుట్ల వార్డు మెంబర్ జెండావత్ చందు నాయక్,యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ మాజీ ఎంపీటీసీ కొల్లి వెంకటరెడ్డి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన 130 కుటుంబాల వైసీపీ నాయకులు కార్యకర్తలు టీడీపీలో చేరారు. మానేపల్లి 40, కొత్త అయ్యగానిపల్లి 50,పాలుట్ల 10,యర్రగొండపాలెం పంచాయతీ 10, గారపెంట 20 కుటుంబాల చొప్పున చేరారు. వారిని మాగుంట శ్రీనివాసరెడ్డి, గూడూరి ఎరిక్షన్ బాబు,పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించి తగిన గౌరవం ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఓటు వినియోగం ఆవశ్యకతపై కళాజాత




అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గ పరిధిలో ఆశిష్ మేలుకొలుపు వారి బృందం ఆధ్వర్యంలో ఓటు వినియోగం ఆవశ్యకతపై శుక్రవారం కళాజాత నిర్వహించారు.స్వీప్ నోడల్ అధికారి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ సుభాని మార్కాపురం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని రాజ్యలక్ష్మి కాలనీ, పూల సుబ్బయ్య కాలనీ, దరిమడుగు ప్రాంతాలలో కళాజాత కార్యక్రమం ద్వారా ప్రజలలో ఓటు వినియోగం, ఆవశ్యకత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

## 8 మంది వాలంటీర్లు రాజీనామా



అగ్ని న్యూస్,మార్కాపురం: జగనన్న చేస్తున్న ప్రజాపాలనలో మేము సైతం అంటూ ప్రజలకు సేవ చేసిన వాలంటీర్లు శుక్రవారం జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు 8 మంది వాలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. జగనన్న సైనికులుగా జగనన్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని 6 వ సచివాలయంవాలంటీర్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కు రాజీనామా పత్రాన్ని అందజేశారు. తమరాజీనామాలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని జగనన్న గెలుపు కోసమే తాము రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తమ వంతు సహకారం అందించేందుకు మహత్తరమైన అవకాశం తనకుదక్కిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి...







## – భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి

అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికలు చివరి అవకాశం గా భావించి ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేసి టిడిపికి విజయాన్ని అందించాలని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జవహర్ నగర్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మార్కాపురం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో కందుల మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకే కాదు, మనందరికీ కూడా చాలా ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ అధికారంలోకి వస్తుందని భరోసా ఇచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపిస్తే జిల్లా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని, ఇక పీడ విరగడ కావాలంటే మనందరం టిడిపి విజయం కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో రావడం తథ్యమని, ఒంగోలు ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కందుల నారాయణ రెడ్డి ని గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికలు మంచికి చెడు జరుగుతున్న సంగ్రామం అని ఆయన అభివర్ణించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, బిజెపి నాయకులు శివారెడ్డి, కృష్ణారావు, జనసేన నాయకులు సురేష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# తాటిపర్తి గెలుపు కోసం ప్రచార బాట పట్టిన సతీమణి

## - ఏడడుగులే కాదు.. రాజకీయాల లోనూ....

అగ్ని న్యూస్,దోర్నాల: ఏడడుగులే కాదు...కష్టమైనా సుఖమైన మీలో సగమే అనేది భార్యాభర్తల బంధం. ఇప్పుడు ఇదే సూక్తి రాజకీయాల్లో కూడా కొనసాగుతోంది.ప్రధానంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమ చౌదరి వార్తల్లో నిలిచింది.గత కొంతకాలంగా ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా చంద్రశేఖర్ గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే నేను కూడా మీ వెంటే అంటూ భాగ్య సీమ చౌదరి భర్త విజయం కోసం రంగంలోకి దిగారు. గత నాలుగైదు రోజులుగా నియోజకవర్గంలో ఆమె ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా ప్రణాళికా బద్ధంగా పర్యటిస్తున్నారు.తన భర్త చంద్రశేఖర్ గెలిపించాలని ఆమె ప్రతి ఊరు ప్రతి ఇల్లు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన వీధుల వెంట ఉన్న వివిధ రకాల వ్యాపార దుకాణదారుల వద్దకు వెళ్లి వినూత్న స్థాయిలో ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా శుక్ర వారం దోర్నాల పట్టణంలో ఏబీఎం పాలెం, మాల పాలెం , దోర్నాల పట్టణంలో ముందుగా నమాజ్ అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలకరిస్తు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమ చౌదరి ఆమెకి తోడుగా అన్న తాటిపర్తి సుధాకర్ వదిన సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ ప్రచారంలో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్ కి ఒక ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గానికి చేయాల్సిన అభివృద్ధిపై ఒక మేనిఫెస్టో సిద్ధం చేసుకున్నామని ప్రజలకు వివరిస్తున్నారు. దశాబ్దాల కాలం నుంచి కలగా మిగిలిపోయిన వెలుగొండ జలాలతో నియోజకవర్గ ప్రజల కాళ్లు కడిగిన చరిత్ర జగన్ దేనని స్పష్టం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్ ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.







## యర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ కి బిగ్ షాక్

### - వైసీపీలో చేరిన 10 టీడీపీ కుటుంబాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:నియోజకవర్గంలోని పెద్దారవీడు మండలం సానికవరం గ్రామంలో 10 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరాయి. వీరికి యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో టిడిపి మాజీ సర్పంచ్ గుంటక వెంకటరమణ రెడ్డి తో పాటు 10 టీడీపీ కుటుంబాలు శుక్రవారం వైఎస్ఆర్సిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వైసీపీ పార్టీలో చేరిన వారిలోగుంటక వెంకటరమణ రెడ్డి, (మాజీ సర్పంచ్), గుంటక మల్లారెడ్డి, పోలే బోయిన శ్రీను (విద్యా కమిటీ చైర్మన్) పానుగంటి సాయన్న (రజక) , పానుగంటి శ్రీను,పానుగంటి నాగశేషులు, పానుగంటి వంశీకృష్ణ,చల్లా మహానంది ఉప్పలపాటి పెద్ద దానియేలు, ఉప్పలపాటి దానియేలు. తదితరులు టి డి పి పార్టీ వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మండల వైస్ కన్వీనర్ తోకల ఆవుల యాదవ్, మండల వైసీపీ సీనియర్ నాయకులు వెన్న శివ కృష్ణారెడ్డి, సేనా రెడ్డి ,సానికవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , గాలి రమణారెడ్డి, గాలి వెంకటేశ్వర్ రెడ్డి, గాలి పాపిరెడ్డి, గాలి కోటయ్య, పానుగంటి బాల వెంకటేశ్వర్లు, డీలర్ స్వామి లక్ష్మయ్య, గాదం పుల్లయ్య, ఉప్పలపాటి శేఖర్, పెద గంగయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 100 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

మొదటి పేజీ తరువాయి

మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పొదిలి మండలంలోని ఏలూరు, తలమల్ల, గోగినేని వారి పాలెం, ఉప్పలపాడు గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు పూలదండలు, హారతులతో స్వాగతం పలికారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ రెడ్డి,కందుల నారాయణరెడ్డి సమక్షంలో తలమల్ల పంచాయతీలోని 100 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో సొసైటీ డైరెక్టర్ ముప్పరాజు శ్రీను, సవిడి బోయిన వెంకటేష్, సవిడి బోయిన ఏడుకొండలు, సవిడిబోయిన శ్రీను, సవిడి బోయిన శ్రీనివాస్, సవిడి బోయిన కోటయ్య సవిడి బోయినకొండలు,సవిడి బోయిన వెంకటేశ్వర్లు, పాపనుబోయిన ఏడుకొండలు, షేక్ మహబూబి,షేక్ మెయ్యి, షేక్ బాబావలి,షేక్ గుల్జార్ బి, షేక్ జిలాని(కనిగిరి ), షేక్ మంత్రి , షేక్ హుస్సేన్, షేక్ హుస్సేన్ బి, షేక్ నూర్ భాషా, షేక్ బాజీ, షేక్ బాల కాశి%శీ%, షేక్ సిద్ధ, షేక్ కాసింబి, షేక్ ముతా, షేక్ చిన్నపులి, షేక్ మూడ స్వామి, షేక్ చాంద్ బి, షేక్ మస్తానీ,షేక్ నల్ల కాశి, షేక్ గోదా, షేక్ రమిజా, షేక్ చిన్న వలి, షేక్ తెల్ల ఖాసిం, షెక్ చాంది, షేక్ తాలు బుడ, షేక్ నూర్ బి, షేక్ చికాసిం,షేక్ బాజాబి, షేక్ కాలిబి, షేక్ నాయబ, షేక్ చిన్న రహమతుల్లా, షేక్ రేహమతుల్లా, షేక్ చాంద్ బి, షేక్ కొండ, నాకు దుటీ, షేక్ బడే, షేక్ మహబూబ్ బాషా, షేక్ బివిజన్, జల్లు, సత్యం, సుక్క, షేక్ మదారి, దుర్గ, అద్దంకి చిట్టీ, షేక్ అమిన, షేక్ మీరభి తదితర 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో వైసిపి పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని బీసీలకు కలిసి సబ్సిడీలను కూడా ఇవ్వడం లేదని తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని భావించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్త మృతి

**- కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎరిక్షన్ బాబు**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన టిడిపి కార్యకర్త కందుల చిన్న భూసయ్య మృతి చెందారు. కార్యకర్త మృతి విషయం తెలుసుకున్న గూడూరి ఎరిక్షన్ బాబు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకువెళ్ళి కార్యకర్త మృతదేహాన్ని చూసి చలించిపోయారు. నిఖార్సయిన కార్యకర్త మృతి పట్ల తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి చనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



# నేడు యర్రగొండపాలెం లో తాటిపర్తి ఎన్నికల ప్రచారం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ బజార్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి తెలిపారు.అక్కడి నుంచి పాత టెలిఫోన్ ఎక్స్చేంజి బజార్, సిద్దార్థ స్కూల్ బజార్, దిలావర్ వారి వీధి, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ వీధి, చింతపల్లి వారి వీధి, పుల్లమ్మ చేను వీధి ,ఆసిఫ్ నగర్, పెద్ద మసీదు వీధిలలో ఎన్నికల ప్రచారం ఉంటుందని తెలిపారు. యర్రగొండపాలెం మండల ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల అధ్యక్షులు, అనుభంద విభాగాల అధ్యక్షులు, సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, బూత్ కన్వీనర్లు కో కన్వినర్ , సచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# దర్మబద్ధ పాలన కోసం రాంబాబు ను గెలిపించండి

**- అన్నా రాంబాబు కోడలు అనూష**

అగ్ని న్యూస్,పొదిలి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దర్మబద్ధ పాలన కోసం మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు ను, ఒంగోలు ఎంపీ గా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష అభ్యర్థించారు. శుభోదయం నగర పంచాయతీ పరిధిలోని పిచ్చిరెడ్డి కాలనీ, విరాట్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్ధులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో అన్నా రాంబాబు కుమార్తె సౌజన్య, పట్టణ అధ్యక్షులు నూర్జహాన్,వైకాపా మహిళా నాయకులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)